


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 05 సంచిక : 75 | గురువారం 16 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

# కళ్లు మూసుకుని తెరిచేలోపే మన ప్రభుత్వం వస్తుంది..!


2 లో

**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** నెల్లూరు జిల్లా పర్యటనలో కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించి స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన ఆయన.. ఈ సందర్భంగా మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకుని, తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లకు శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కేసీఆర్


2 లో

**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బుధవారం ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులతో భేటీ అయిన ఆయన.. జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కేంద్రానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

మహిళా బిల్లుకు సంపూర్ణ మద్దతు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు.

# పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

## గ్రామీణ తెలంగాణకు ఊరట

- డీలిమిటేషన్‌తో భారీగా పెరగనున్న సీట్లు
- అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుదల
- లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు విస్తరణ
- మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు
- ఎస్సీ, ఎస్టీ సీట్ల కేటాయింపులో మార్పులు
- జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన
- పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా కొత్త సీట్లు
- హైదరాబాద్ పరిసరాల్లో భారీ పెరుగుదల అంచనా
- డీలిమిటేషన్ కమిటీలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం




**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** డీలిమిటేషన్ ప్రక్రియతో రాష్ట్రంలో భారీగా అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలు పెరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, మహిళలకు చట్టసభల్లో మూడో వంతు సీట్ల రిజర్వేషన్‌లతో రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. అదే సమయంలో సీట్ల రిజర్వేషన్‌లు, భౌగోళిక సరిహద్దుల్లో మార్పులు జరగనున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్‌లు, మహిళా సీట్లను ఖరారు చేయనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 17 లోక్‌సభ స్థానాలు 26కు పెరగనున్నాయి. ఒక్కో లోక్‌సభ సీటుకు 7 అసెంబ్లీ స్థానాల చొప్పున శాసనసభ స్థానాలు 182కి చేరనున్నాయి. వీటిలో మహిళలకు 60 సీట్లు రిజర్వ్ కానున్నాయి. రాష్ట్రంలో 3,50,40,000 జనాభా ఉందని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. మొత్తం 182 సీట్లలో ఒక్కో అసెంబ్లీ సీటుకు సగటున 1.92 లక్షల జనాభా ఉండేలా నియోజకవర్గాలను ఏర్పాటు చేయనున్నారు. దీనికి 10 శాతం ఎక్కువ లేదా 10 శాతం తక్కువ కానీ జనాభా ఉండేలా నియోజకవర్గాలను రూపొందించవచ్చు. ఈ నిబంధనను పునర్విభజన కమిషన్‌లో పొందుపర్చనున్నారు. గతంలోనూ ఈ రూల్ ఉంది. నియోజకవర్గాల పునర్విభజనను ఆదిలాబాద్ నుంచి ప్రారంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

రిజర్వేషన్ల వారీగా సీట్లు..

రాష్ట్రంలో పెరిగే అసెంబ్లీ స్థానాలతో కలుపుకుని ఎస్సీలకు 28 సీట్లు, ఎస్టీలకు 16 అసెంబ్లీ సీట్లు రిజర్వ్‌కానున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం.. రాష్ట్రంలో 3.50 కోట్ల జనాభా ఉండగా ఇందులో పురుషులు 1.76 కోట్లు, మహిళలు 1.73 కోట్లు ఉన్నారు. తెలంగాణలో ఎస్సీల జనాభా 54.09 లక్షలుగా ఉంది. దీంతో ఎస్సీలకు 15.45 శాతం సీట్లు రిజర్వ్‌చేయాల్సి ఉంటుంది. ఎస్టీల జనాభా 31.78 లక్షలుగా ఉండటంతో వారికి 9.08 శాతం సీట్లు కేటాయించాల్సి ఉంది. మిగిలిన సీట్లు జనరల్ కేటగిరీగా పరిగణిస్తారు. ఈ లెక్కల ప్రకారం ఎస్సీలకు 28 సీట్లు, ఇందులో 9 సీట్లు ఎస్సీ మహిళలకు దక్కే అవకాశాలున్నాయి. మరోవైపు ఎస్టీలకు 16 సీట్లు కేటాయించే అవకాశాలున్నాయి. ఇందులో 5 సీట్లు మహిళలకు రిజర్వ్‌కానున్నాయి.

మిగతాది 2 లో

# బీహార్ సీఎంగా సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం


2 లో

**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు సాగిన 'నితీష్ కుమార్ శకం' అధికారికంగా ముగిసింది. దశాబ్ద కాలానికి పైగా రాష్ట్రాన్ని పాలించిన నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడంతో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది.

# యుద్ధమేఘాలు..10,000 మంది సైనికులతో హర్మూజ్ దిగ్బంధనం


2 లో

**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ తీరంలోని ఓడరేవులను లక్ష్యంగా చేసుకుని అమెరికా భారీ సైనిక దిగ్బంధాన్ని ప్రారంభించింది. అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన శాంతి చర్చలు విఫలం కావడంతో, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా సైన్యం ఈ సాహసోపేతమైన చర్యకు దిగింది.


# రాష్ట్రంలో నేటి నుంచి జనగణన ప్రారంభం

## ఆటంకం కలిగిస్తే క్రిమినల్ చర్యలే..!


2 లో

**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుండి 'జనగణన-2006' ప్రక్రియ ప్రారంభం కానుందని ప్రాజెక్టు డైరెక్టర్ నివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో గృహాల లెక్కింపు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల.. బాలికలదే హవా



2 లో

**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఏపీ ఇంటర్మీడియట్ 2025-26 పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది 10.50 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా.. ఫస్టియర్లో 77 శాతం మంది విద్యార్థులు (3,61,526) పాసవ్వగా.. సెకండియర్లో 81 శాతం మంది విద్యార్థులు (3,59,816) ఉత్తీర్ణులైనట్లు మంత్రి వెల్లడించారు. ఒకేషనల్ కోర్సులో ఫస్టియర్ స్టూడెంట్స్ 61 శాతం పాసవ్వగా.. సెకండియర్లో 74 శాతం పాసైనట్లు మంత్రి వివరించారు.

# టీడీపీలో నూతన శకం

## జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్

**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలుగుదేశం పార్టీని రాబోయే 2029 ఎన్నికలకు సమరోత్సాహంతో సిద్ధం చేసే క్రమంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటిస్తూ.. విధేయతకు, కష్టపడే తత్వానికి పెద్దపీట వేశారు.

లోకేష్‌కు జాతీయ బాధ్యతలు.. పల్లాకు రాష్ట్ర పగ్గాలు

పార్టీలో నూతన నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా మంత్రి నారా లోకేష్‌ను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును కొనసాగిస్తూ పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించారు.

ఈ నూతన కార్యవర్గంలో చంద్రబాబు నాయుడు సామాజిక సమీకరణాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. మొత్తం 185 మందితో కూడిన రాష్ట్ర కమిటీలో 122 స్థానాలను బడుగు, బలహీన వర్గాలకే


2 లో

కేటాయించి సామాజిక విప్లవానికి తెరలేపారు.

## కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు సుప్రీంకోర్టు షాక్.. టీజీ హైకోర్టు ఆర్డర్‌పై ట్విస్ట్



**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు జారీ చేసిన తాత్కాలిక ముందస్తు బెయిల్‌పై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ భార్య రిణికి భూయాన్ శర్మకు వివిధ దేశాల పాస్ పోర్టులు ఉన్నాయంటూ పవన్ ఖేరా చేసిన ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో రిణికి భూయాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్ ఖేరాపై గువాహటిలో కేసు నమోదు అయింది. ఆ తర్వాత పవన్ ఖేరా కోసం అసోం పోలీసులు వెతుకుతున్నారు. ఈ క్రమంలో ఆయన హైదరాబాద్‌లో తలదాచుకున్నారు. ఈ క్రమంలోపవన్ ఖేరా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై ఈనెల10న విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. సుజన.. పవన్ ఖేరాకు వారంరోజుల పాటు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేశారు. ఈ లోపు తగిన ఉపశమనం కోసం గువాహటి హైకోర్టును ఆశ్రయించాలని ఆదేశించారు. తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేయడాన్ని అసోం పోలీసులు ఈ నెల 12వ తేదీన సుప్రీంకోర్టులో సవాల్ చేసారు. ఈ పిటిషన్ పై బుధవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. తెలంగాణ హైకోర్టు జారీ చేసిన తాత్కాలిక ముందస్తు బెయిల్‌పై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది.

## రాష్ట్రంలో నేటి నుంచి జనగణన ప్రారంభం ఆటంకం కలిగిస్తే క్రిమినల్ చర్యలే..!



**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుండి 'జనగణన-2006' ప్రక్రియ ప్రారంభం కానుందని ప్రాజెక్టు డైరెక్టర్ నివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో గృహాల లెక్కింపు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గణాంకాల సేకరణకు వచ్చే అధికారులకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించి, ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆటంకం కలిగిస్తే..

ఈ ప్రక్రియకు ఎవరైనా ఆటంకం కలిగించినా లేదా అధికారుల విధులకు అడ్డుతగిలినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ నివాస్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జనగణన అనేది అత్యంత కీలకమైన బాధ్యత అని, దీనిని విజయవంతం చేసేందుకు పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నివాస్ కోరారు.

## కదిరిలో పేలిన గ్యాస్ సిలిండర్లు.. నలుగురు దుర్మరణం.. మరో ఆరుగురికి?




**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో భారీ పేలుడు జరిగింది. ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలడంతో నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు గాయపడగా.. స్థానికులు, పోలీసులు వారిని రక్షించి, హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గ్యాస్ సిలిండర్లు పేలడమే కారణమని భావిస్తున్నా.. పోలీసులు, క్లూస్ టీమ్ తనిఖీల్లో కీలక ఆధారాలు సేకరించాయి. ధ్వంసమైన ఇంట్లో పేలుడు పదార్థాలను అమర్చడానికి ఉపయోగించే డ్రిల్లింగ్ మిషన్‌ను పోలీసులు గుర్తించారు. దీంతో ఈ ప్రమాదానికి కారణం గ్యాస్ సిలిండర్ కాదని, నిల్వ ఉంచిన డిటోనేటర్లేనని పోలీసులు బలంగా అనుమానిస్తున్నారు. జనావాసాల మధ్య పేలుడు పదార్థాలను ఎందుకు నిల్వ చేశారు? ఆ ఇంట్లో డ్రిల్లింగ్ మిషన్ ఎందుకు ఉంది? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాంబ్ స్క్వాడ్ కూడా ఘటనాస్థలాన్ని పరిశీలించి నమూనాలను సేకరించింది. ఈ అక్రమ నిల్వలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.

## కళ్లు మూసుకుని తెరిచేలోపే మన ప్రభుత్వం వస్తుంది..!

మొదటి పేజీ తరువాయి




మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టులను ప్రారంభించామని తెలిపారు.

సుమారు రూ.20 వేల కోట్ల పెట్టుబడులతో ఈ పనులను ప్రారంభించామని, మరో రూ.6 వేల కోట్లతో విస్తరణ పనులు పూర్తి చేయాలని సంకల్పించామని చెప్పారు. పోర్టుల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక అనుమతులు కూడా పూర్తయ్యాయని వివరించారు. రామాయపట్నం పోర్టు 95 శాతం పనులు పూర్తయ్యాయని, శ్రీకాకుళం జిల్లాలోని మూలాపేట పోర్టులో 35 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మచిలీపట్నం పోర్టు పనులు కూడా వేగంగా సాగాయని చెప్పారు జగన్.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను 2024 మార్చిలో వర్చువల్‌గా ప్రారంభించామని, అన్ని పనులు పూర్తయినా ఇప్పటివరకు ఉపయోగంలోకి తేవలేదని జగన్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఏర్పాటు చేసి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

మత్స్యకారులకు 1250 మెకనైజ్డ్ బోట్లు అందించాలని నిర్ణయించామని, ఒక్కో బోటుకు 12 మంది మత్స్యకారులు యజమానులు అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశామని వెల్లడించారు వైఎస్ జగన్. తమ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ బోట్లు ఇప్పటికీ మత్స్యకారులకు అందేవని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మత్స్యకారుల గురించి ఆలోచించడంలేదని జగన్ ఆరోపించారు. తమిళనాడు నుంచి వచ్చిన బోట్లు ఇక్కడ వేట చేస్తున్నాయని, స్థానిక మత్స్యకారుల సంపదను తరలించుకుంటున్నారని అన్నారు. వాటిని పట్టుకుని పోలీసులకు అప్పగించినా, ప్రభావశీలుల జోక్యంతో విడిపించారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాంతంలో ప్రైవేట్ డిఫెన్స్ ఫ్యాక్టరీ కోసం భూములు కేటాయిస్తున్నారని, ఇది మత్స్యకారులకు అన్యాయం అని జగన్ అన్నారు. అవసరమైతే కృష్ణపట్నం పోర్టు ప్రాంతంలో భూములు ఇవ్వవచ్చని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ప్రైవేట్ ఫ్యాక్టరీని అక్కడి నుంచి తరలిస్తామని చెప్పారు.

రాష్ట్రంలోని అన్ని ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల సొత్తేనని జగన్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మళ్లీ వస్తే హార్బర్ పరిధిలోని మత్స్యకారులను మ్యాపింగ్ చేసి బోట్లు అందిస్తామని, ఈ ఫిషింగ్ హార్బర్‌ను పూర్తిగా వారికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మత్స్యకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. చివరగా, "దేవుడు అన్నీ చూస్తున్నాడు.. కళ్లుమూసుకుని తెరిచేలోపు మన ప్రభుత్వం వస్తుంది" అంటూ వ్యాఖ్యానించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి.

## టీడీపీలో నూతన శకం.. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్

మొదటి పేజీ తరువాయి

ఇందులో బీసీలకు 77, ఎస్సీలకు 25, ఎస్టీలకు 7 మరియు మైనార్టీలకు 13 స్థానాలు కల్పించారు. శాతాల వారీగా చూస్తే బీసీలకు 40 శాతం, ఎస్సీలకు 25 శాతం చొప్పున ప్రాతినిధ్యం లభించింది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్తులో రాబోయే నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ మరియు 33 శాతం మహిళా రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకుని మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్ర కమిటీలో ఏకంగా 50 మంది మహిళలకు చోటు కల్పించడం విశేషం.

పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కిందిస్థాయి కార్యకర్తలకు అత్యున్నత గౌరవం దక్కింది. పార్టీ నిర్ణాయక మండలి అయిన పొలిట్ బ్యూరోలో సామాన్య కార్యకర్తలను నియమించి చంద్రబాబు అందరినీ ఆశ్చర్యపరిచారు. ఓ మండల పార్టీ అధ్యక్షురాలిని నేరుగా పొలిట్ బ్యూరోలోకి తీసుకోవడం ద్వారా, పార్టీ కోసం కష్టపడే వారికి ఆకాశమే హద్దు అని నిరూపించారు. 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీని కూర్చారు. జాతీయ కమిటీలో ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, 18 మంది ఉపాధ్యక్షులు మరియు 10 మంది అధికార ప్రతినిధులకు అవకాశం కల్పించారు.

మొత్తంగా పార్టీ యంత్రాంగాన్ని కొత్త పుంతలు తొక్కించేలా ఈ నియామకాలు జరిగాయి. రాష్ట్ర కమిటీలో ఏడుగురు ప్రధాన కార్యదర్శులు, 16 మంది ఉపాధ్యక్షులు, 14 మంది అధికార ప్రతినిధులు, 10 మంది జోనల్ కో-ఆర్డినేటర్లను నియమించారు. వీటితో పాటు నాలెడ్జ్ కమిటీ, హెచ్ఆర్డీ కమిటీల్లో కూడా నియామకాలు పూర్తి చేశారు. సీనియర్ల అనుభవాన్ని, యువత ఉత్సాహాన్ని సమతుల్యం చేస్తూ రూపొందించిన ఈ కమిటీలు రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## పెరగనున్న అసెంబ్లీ స్థానాలు.. గ్రామీణ తెలంగాణకు ఊరట

మొదటి పేజీ తరువాయి

138 సీట్లు జనరల్ కేటగిరిలో ఉండనున్నాయి. ఇందులో మహిళలకు 46 సీట్లు రిజర్వ్ కానున్నాయి. తెలంగాణలో ప్రస్తుతం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా వీటిని 26కు పెరగనున్నాయి. ఇందులో 8 స్థానాలు మహిళలకు రిజర్వ్ కానున్నాయి. ఇప్పటికే ఎస్సీలకు 3, ఎస్టీలకు 2 లోక్‌సభ స్థానాలు రిజర్వ్ కాగా వీరికి మరోకటి లేదా 2 సీట్లు వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా. ఇందులో మహిళా రిజర్వేషన్లు సైతం అమలు చేయనున్నారు.

107 నుంచి 182 వరకు..

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో 107 అసెంబ్లీ స్థానాలు ఉండేవి. 2008లో జరిగిన పునర్విభజనలో తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 119కి చేరాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. పునర్విభజన చట్టంలో తెలంగాణలో అసెంబ్లీ సీట్లను 153కు పెంచనున్నట్లుగా చట్టంలో పొందుపర్చారు. అయితే, పునర్విభజన చట్టాన్ని అమలు చేయలేదు. దీంతో 119 సీట్లే కొనసాగుతున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు 182 వరకు పెరగనున్నాయి.

కమిటీలో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలు

డీలిమిటేషన్‌కమిటీకి సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వం వహించనున్నారు. ఈ కమిటీలో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్, రాష్ట్రంలోని కేంద్రం ఎన్నికల సంఘం ప్రతినిధి, సెన్సెస్‌అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా, ఇతర అధికారులు కమిటీలో ఉంటారు. వీరితో పాటుగా 10 మంది చట్టసభల ప్రజాప్రతినిధులు ఉంటారు. వీరిలో ఐదుగురు లోక్‌సభ సభ్యులు, ఐదుగురు శాసనసభ్యులు అసోసియేట్ సభ్యులుగా ఉంటారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐదుగురు లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్‌ఎంపిక చేస్తారు. ఐదుగురు ఎమ్మెల్యేలను శాసనసభ స్పీకర్ ఎంపిక చేస్తారు. ఈ 10 మంది డీలిమిటేషన్?కమిటీ సమావేశాలకు హాజరై వారి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు, అభ్యంతరాలు తెలుపొచ్చు.

ప్రస్తావనకు రాని పెద్దల సభ

కేంద్రం ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులో శాసనమండలి, రాజ్యసభలో సీట్ల పెంపు ప్రస్తావనను తీసుకురాలేదు. శాసనసభలో ఉండే సీట్ల సంఖ్యలో మూడో వంతు మండలిలో ఉంటాయి. ప్రస్తుతం మండలిలో 40 సీట్లు ఉండగా.. అవి 60కి పెరగాల్సి ఉన్నది. కేంద్రం మాత్రం ప్రస్తుత బిల్లుల్లో మండలి ప్రస్తావన తీసుకరాలేదని గుర్తు చేస్తున్నారు. దీనిపై రాజకీయ విశ్లేషకులు, నిపుణులు డీలిమిటేషన్ అమలయ్యాక కేంద్రం మరొక బిల్లులో రాజ్యసభ, మండలికి సంబంధించిన సీట్ల పెంపుపై ప్రత్యేక బిల్లులు తీసుకువస్తారని, అప్పుడు వాటి సీట్లు పెరుగుతాయని విశ్లేషిస్తున్నారు.


పట్టణ ప్రాంతాల్లో పెరగనున్న సీట్లు..

డీలిమిటేషన్‌లో భాగంగా పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. గత రెండు దశాబ్దాలుగా పట్టణాలకు వలసలు పెరిగాయి. అవి జిల్లా కేంద్రాలకు, రాష్ట్ర రాజధానికి పెరుగుతూ వచ్చాయి. ఈ నేపథ్యంలో పెరిగే సీట్లు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లోనే ఉండనున్నాయి. మరీ ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ సీట్లు పెరుగుతాయని ఒక అంచనాకు వచ్చారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌జిల్లాలో ప్రస్తుతం 25 సీట్లు ఉన్నాయి. వీటిలో అదనంగా మరో 15 సీట్ల వరకు పెరిగే అవకాశం ఉందని సమాచారం. వీటితో పాటుగా సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రాపురం, పటాన్ చెరు, సంగారెడ్డి, సదాశివపేట తదితర ప్రాంతాలతో మరో నాలుగైదు నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇలా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే 45 నుంచి 50 వరకు సీట్లు పెరిగే అవకాశం ఉంది.

ఊపిరి పీల్చుకున్న గ్రామీణ తెలంగాణ..

2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేయాలని నిర్ణయించడంతో గ్రామీణ తెలంగాణ ఊపిరి పీల్చుకుందనే చెప్పవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. 2011 తర్వాత గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు భారీగా వలసలు పెరిగాయి. 2011కు ముందు వలసలు ఉన్నా.. తక్కువగా ఉన్నాయని, ఆ తరువాత రాను రాను ప్రతిఏటా పట్టణీకరణ పెరిగింది. ఉపాధి, ఉద్యోగాల కోసం పట్టణాలకు ఎక్కువగా వలసలు వచ్చాయి. గత 15 ఏండ్లలో హైదరాబాద్ నగరంలో జనాభా పెరిగింది. దీంతో శేరిలింగంపల్లి, ఎల్బీనగర్, కుత్బుల్లాపూర్, మేడ్చల్, రాజేంద్రనగర్, పటాన్‌చెరు, మహేశ్వరం, ఉప్పల్ లాంటి నియోజకవర్గాల్లో విపరీతమైన వలసలు పెరిగాయి. దీంతో ఆయా నియోజకవర్గాలతో ఒక్కొక్కటికి మూడు, నాలుగు నియోజకవర్గాలుగా మారే అవకాశం ఉండేదని, కానీ, 2011 జనాభా లెక్కలను తీసుకోవడంతో కొంత తక్కువగానే సీట్లు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

## ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల.. బాలికలదే హవా




**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఏపీ ఇంటర్మీడియట్ 2025-26 పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది 10.50 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా.. ఫస్టియర్లో 77 శాతం మంది విద్యార్థులు (3,61,526) పాసవ్వగా.. సెకండియర్లో 81 శాతం మంది విద్యార్థులు (3,59,816) ఉత్తీర్ణులైనట్లు మంత్రి వెల్లడించారు. ఒకేషనల్ కోర్సులో ఫస్టియర్ స్టూడెంట్స్ 61 శాతం పాసవ్వగా.. సెకండియర్లో 74 శాతం పాసైనట్లు మంత్రి వివరించారు. బాలురు, బాలికల వారిగా చూస్తే.. ఇంటర్ ఫస్టియర్లో 72 శాతం బాలురు పాసవ్వగా.. 81 శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్లో బాలురు 76 శాతం పాసవ్వగా.. 85 శాతం మంది బాలికలు పాసయ్యారు. గడిచిన 12 ఏళ్లలో ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని మంత్రి అభినందించారు. విద్యార్థులు https://resultsbie.ap.gov.in వెబ్ సైట్లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలను పొందవచ్చు. లేదా వాట్సప్ లో 9552300009 నంబర్ కు Hi అని మెసేజ్ చేసి, హాల్ టికెట్ నంబర్ ను పంపితే రిజల్ట్ నేరుగా వాట్సప్ కే వస్తుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థులు అధైర్యపడవద్దని సూచించారు. మరింత పట్టుదలతో శ్రమించి సప్లిమెంటరీలో మంచి మార్కులతో పాసవ్వాలని ఆకాంక్షించారు. ఈ సున్నితమైన సమయంలో విద్యార్థులకు తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యాలు, మద్దతివ్వాలని విజ్ఞప్తి చేసింది.

## బీహార్ సీఎంగా సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం



*న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):* బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు సాగిన 'నితీష్ కుమార్ శకం' అధికారికంగా ముగిసింది. దశాబ్ద కాలానికి పైగా రాష్ట్రాన్ని పాలించిన నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడంతో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి బీహార్ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పాట్నాలోని లోక్ భవన్‌లో నిర్వహించిన ఘనమైన వేడుకలో బీహార్ గవర్నర్ సయ్యద్ అటా హస్నైన్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో బీహార్‌లో బీజేపీ తరపున ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన తొలి నాయకుడిగా సామ్రాట్ చౌదరి చరిత్ర సృష్టించారు.

సామ్రాట్ చౌదరి పట్టాభిషేకం వెనుక ఆసక్తికరమైన నేపథ్యం ఉంది. 1968లో రాజకీయ కుటుంబంలో జన్మించిన సామ్రాట్ చౌదరి, గతంలో బీహార్ ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. బీహార్‌లోని ఓబీసీ సామాజిక వర్గాల్లో, ముఖ్యంగా కోయిరీ, కుష్వాహ వర్గాల్లో ఆయనకు ఉన్న బలమైన పట్టును గుర్తించిన బీజేపీ అధిష్టానం, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆయనకు రాష్ట్ర పగ్గాలు అప్పగించింది.

సామ్రాట్ చౌదరి నియామకాన్ని ఎన్డీయే కూటమి నేతలు స్వాగతించారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ స్వయంగా సామ్రాట్‌ను కలిసి అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో బీహార్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, నితీష్ కుమార్ రాజ్యసభ కు వెళ్లడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఎన్డీయే వ్యూహాలకు మరింత బలం చేకూరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టడంతో బీహార్‌లో బీజేపీ తన సొంత బలాన్ని చాటుకోవడమే కాకుండా, రాష్ట్రాభివృద్ధిలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

## యుద్ధమేఘాలు..10,000 మంది సైనికులతో హర్మూజ్ దిగ్బంధనం

మొదటి పేజీ తరువాయి

భారీగా మోహరించిన అమెరికా బలగాలు

అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఆపరేషన్ కోసం సుమారు 10,000 మంది సుశిక్షితులైన సిబ్బందిని రంగంలోకి దించారు. వీరిలో మెరైనర్లు, సెయిలర్లు మరియు ఎయిర్‌మెన్‌లు ఉన్నారు. ఈ దిగ్బంధనంలో 12 అత్యాధునిక యుద్ధనౌకలు, పలు యుద్ధ విమానాలు పాల్గొంటున్నట్లు తెలుస్తుంది. ఈ పరిణామాలతో గత 24 గంటల్లో అమెరికా దిగ్బంధనాన్ని దాటి ఒక్క నౌక కూడా హర్మూజ్‌ను దాటలేదని సెంట్రల్ కమాండ్ తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ధృవీకరించింది. నిబంధనలు ఉల్లంఘించి ఇరాన్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన 6 వాణిజ్య నౌకలను అమెరికా సైన్యం వెనక్కి పంపినట్లు సమాచారం.

చర్చల విఫలమే ప్రధాన కారణం..

పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో ఇటీవల జరిగిన అమెరికా-ఇరాన్ చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో ఈ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తుంది. ఇరాన్ తన అణు కార్యకలాపాలను నియంత్రించుకోకపోవడం, హర్మూజ్ జలసంధిలో రాకపోకలు సాగించే నౌకల నుంచి అక్రమంగా టోల్ వసూలు చేయడం వంటి చర్యలను నిరసిస్తూ అమెరికా ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే, ఇతర దేశాలకు వెళ్లే నౌకలకు 'ఫ్రీడమ్ ఆఫ్ నావిగేషన్' కింద అనుమతి ఉంటుందని, కేవలం ఇరాన్ ఓడరేవులకు వెళ్లే మరియు వచ్చే నౌకలను మాత్రమే అడ్డుకుంటామని అమెరికా స్పష్టం చేసింది.

ప్రపంచ మార్కెట్లపై ప్రభావం..

అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో అంతర్జాతీయంగా ముడి చమురు సరఫరా పై తీవ్ర ప్రభావం పడింది. గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న అనిశ్చితి కారణంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా 7 నుంచి 8 శాతం వరకు పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ చమురు ధర 100 మార్కును దాటడం ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు ఇరాన్ కూడా తన సైన్యాన్ని అప్రమత్తం చేయడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఉత్కంఠ నెలకొంది.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కేసీఆర్




**న్యూస్ డెస్క్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బుధవారం ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులతో భేటీ అయిన ఆయన.. జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కేంద్రానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

మహిళా బిల్లుకు సంపూర్ణ మద్దతు: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు. "మేము అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ల కోసం తీర్మానం చేశాం. ఈ బిల్లుకు రాజ్యసభలో మా ఎంపీలు మద్దతు ఇస్తారు" అని ఆయన స్పష్టం చేశారు.

డీలిమిటేషన్‌పై 'దక్షిణాది' ఆందోళన: నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఉంటే దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని తేల్చి చెప్పారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24% ఎంపీ సీట్లు ఉన్నాయని, భవిష్యత్తులో సీట్లు పెంచినా ఈ శాతం తగ్గకుండా చూడాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని, అంతవరకు తొందరపడవద్దని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు.

పార్టీ కార్యక్రమాలపై చర్చ.: రాజకీయ అంశాలతో పాటు పార్టీ సంస్థాగత కార్యక్రమాలపై కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ, అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కేటీఆర్, హరీష్ రావులను ఆదేశించారు.

# జర్నలిస్ట్ జీలుకర కృష్ణాకర్ కు దళిత రత్న అవార్డ్



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, ఉద్యమ కళాకారుడు జీలుకర కృష్ణాకర్ కి ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు ప్రదానం చేయడం జరిగింది. అంబేద్కర్ ఆశయాలను సమాజంలో విస్తరించడంలో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందజేశారు. జీలుకర కృష్ణాకర్ జర్నలిజం రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందడమే కాకుండా, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు. ముఖ్యంగా ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాల స్వరాన్ని సమాజానికి వినిపించేందుకు ఆయన "బహుజన న్యూస్ టీవీ"ను స్థాపించడం విశేషం. ఈ ఛానల్ ద్వారా అణగారిన వర్గాల సమస్యలు, హక్కులు, అభివృద్ధి అంశాలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ, బహుజన వర్గాల అభ్యున్నతికి మీడియా వేదికగా బహుజన న్యూస్ టీవీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. జీలుకర కృష్ణాకర్ సామాజిక ఉద్యమాలతో పాటు కళారంగంలో కూడా ప్రజలలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అవార్డు స్వీకరించిన అనంతరం జీలుకర కృష్ణాకర్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని చెప్పారు. డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలోనే ముందుకు సాగుతూ, బహుజన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు, కళాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణాకర్ కి అభినందనలు తెలిపారు.

# పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యల సాధనకై 17న నిరసన

## టీజీఈ జెఏసి ఖమ్మం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్ టీచర్స్ వర్కర్స్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ పి .శ్రీనివాస్ రెడ్డి గారికి జెడ్ ఎస్ జైపాల్, మోదుగు వేలాద్రి, అధ్యక్షతన వినతి పత్రం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్స్ యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమవేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు దశల వారి ఆందోళనలలో భాగంగా 17వ తారీకు మధ్యాహ్నం భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు మండల కార్యాలయాలలో, డివిజన్ కార్యాలయాలలో, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన, ఈ క్రింది తెలిపిన దీర్ఘకాలిక పెండింగ్ (4) ప్రధాన సమస్యలను పరిశీలించి, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి అనుమతి కోరుతూ వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో టీజీఈ జెఏసి భాగస్వామ్య సంఘాలు అందరూ పెద్ద ఎద్దుల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో , TRESA జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, TSUTF అధ్యక్షులు రంజాన్, టీజీవో కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, TNGO జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏలూరి కోణార్, SGPA అధ్యక్షులు పరిష పుల్లయ్య, తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు వెంకటపతి రాజు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు రవికుమార్ నాగేశ్వరరావు, ఈ.రామకృష్ణ, , టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పూర్వా జేఏసీ చైర్మన్ పొట్టపింజర రామయ్య, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ కార్యదర్శి కాంపాటి వెంకటరమణ,



పంచాయతీరాజ్ మినిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు. రాజేష్ గుప్తా, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు .అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగన్న, గుప్త, గోవింద కృష్ణయ్య, అన్వర్, ఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు మహ్మాద్ జావేద్ మృతికి సంతాపం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సూర్యాపేట సమీపంలో జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరం మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ మరణించారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నామని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు తెలిపారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కఠిన సమయంలో వారికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని దేవకి వాసుదేవ రావు గారు తెలిపారు.

# ఉద్యోగుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలి: టీజీఈ జెఏసి ఖమ్మం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్ టీచర్స్ వర్కర్స్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ పి .శ్రీనివాస్ రెడ్డి గారికి జెడ్ ఎస్ జైపాల్, మోదుగు వేలాద్రి, అధ్యక్షతన వినతి పత్రం సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్స్ యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమవేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు దశల వారి ఆందోళనలలో భాగంగా అన్నీ (33) జిల్లాల లో హైదరాబాద్ సిటీ (నూణ)లో, సెక్రటేరియట్ తో కలిపి యావత్ తెలంగాణలో గల సమస్త మండల కార్యాలయాలలో, డివిజన్ కార్యాలయాలలో, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన, ఈ క్రింది తెలిపిన దీర్ఘకాలిక పెండింగ్ (4) ప్రధాన సమస్యలను పరిశీలించి, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

(2)వ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలి: పిఆర్సి కమిటీ ఏర్పాటు చేసి దాదాపుగా 30 నెలలు పూర్తి అయిన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు 51% ఫిట్ మెంటుతో తెలంగాణ లో 2వ పి.ఆర్.సి ని అమలు చేయాలని, పి.ఆర్.సి కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లో పొడిగించొద్దని పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించి, జూన్ 2 లోపు అమలు చేయాలి. లేనట్టయితే TGEJAC కార్యాచరణ ఉంటుందని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాము.

పెండింగ్ బిల్లుల విడుదల: ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకు పోతున్నాయి. కావున ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే ఏక మొత్తంగా విడుదలచేసి పెన్షనర్స్ కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలి. ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరు: ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉపకమిటి ఇప్పటికే నిర్ణయంతీసుకొన్నప్పటికి దీన్నీ వెంటనే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలుమార్లు టీజీఈ జేఏసీ తో జరిపిన సమావేశాలలో చెబుతున్నప్పటికీ అమలు కావడంలేదు. దీనివల్ల ఉద్యోగులు పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త జునూ స్కీం విధి విధానాలను వెంటనే రూపొందించి, మే 1వ తేది నుండి ఉద్యోగులు మరియు పెన్షనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలి. ఎ) రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ (CPS)ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం (OPS) ను పునరుద్ధరణ చేయాలి. బి) 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం ను అమలు చేయాలి.

పైన తెలిపిన (4) ప్రధాన డిమాండ్ లతో పాటు తెలంగాణ రాష్ట ప్రభుత్వ ఉద్యోగులకు సంబందించిన, మిగిలిన దీర్ఘకలికంగా ఉన్న (64) అంశాలలో పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో , TRESA జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, TSUTF అధ్యక్షులు రంజాన్, టీజీవో కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, TNGO జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏలూరి కోణార్, SGPA అధ్యక్షులు పరిష పుల్లయ్య, తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు వెంకటపతి రాజు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు రవికుమార్ నాగేశ్వరరావు, ఈ.రామకృష్ణ, , టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పూర్వా జేఏసీ చైర్మన్ పొట్టపింజర రామయ్య, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ కార్యదర్శి కాంపాటి వెంకటరమణ, పంచాయతీరాజ్ మినిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ గుప్తా, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు.అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగన్న, గుప్త, గోవింద కృష్ణయ్య, అన్వర్, ఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జావిద్ మృతి పట్ల ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి



**హైదరాబాద్, కెరటం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం నియోజకవర్గానికి చెందిన మహ్మద్ జావిద్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పాటు పనిచేసి, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించిన జావిద్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాకుండా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. శోక సంద్రంలో ఉన్న జావిద్ కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జావీద్ మృతికి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్ర దిగ్భ్రాంతి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహ్మద్ జావిద్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జావిద్ ఒక నిబద్ధత కలిగిన నాయకుడని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండేవారని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా అందరితో స్నేహపూర్వకంగా ఉండే జావిద్ మరణం ఖమ్మం రాజకీయ క్షేత్రానికి, ముఖ్యంగా మైనార్టీ వర్గాలకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# మహమ్మద్ జావేద్ కు తుమ్మల యుగంధర్ నివాళులు




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** బుధవారం జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యుడు మహ్మద్ జావీద్ ఆకస్మిక మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు జావీద్ నివాసానికి వెళ్లి, వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, జావీద్ మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, సీనియర్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ జావిద్ మృతి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి

### కాంగ్రెస్ పార్టీకి జావిద్ అందించిన సేవలు మరువలేనివి

### జావిద్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కాంగ్రెస్ సీనియర్ నేత, ఖమ్మం కార్పొరేషన్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలపాటు పార్టీ కష్టకాలంలో ముందుండి జావిద్ సేవలు అందించారని గుర్తు చేశారు. ఖమ్మం నగర కార్పొరేషన్ మాజీ అధ్యక్షునిగా, ప్రస్తుతం పిసిసి కార్యవర్గ సభ్యునిగా, రాజీవ్ గాంధీ పంచాయతీ అభియాన్ కమిటీలో కీలక నేతగా, సేవాదళ్ రాష్ట్ర నాయకునిగా సుదీర్ఘకాలం పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివి అన్నారు. మహమ్మద్ జావిద్ కుటుంబానికి యావత్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. జావిద్ కుటుంబానికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. జావిద్ ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు.

# జావీద్ మృతికి మాజీ మంత్రి పువ్వాడ నివాళులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ జావిద్ సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. వారి పార్థివదేహాన్ని సందర్శించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ సందర్బంగా జావీద్ మరణం తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# జావీద్ మృతికి ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన సంతాపం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** పూర్వ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జ్ జిల్లా వాసులకు సుపరిచితులు , కాంగ్రెస్ కార్యకర్తల ఆశాజ్యోతి కరుడుగట్టిన కాంగ్రెస్ వాది మహమ్మద్ జావేద్ ఖమ్మం నగరం నుండి హైదరాబాద్ వెళ్తూ సూర్యాపేట వద్ద( కొత్త హైవే) పిల్లలమర్రి గ్రామం వద్ద రోడ్ యాక్సిడెంట్లో చనిపోయినారు.అందరినీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తి దూరమయ్యారంటే ఇంకా నమ్మశక్యం కావడం లేదు నిన్ననే జిల్లా కార్యక్రమంలో అందరినీ ఆప్యాయంగా పలకరించిన జావేద్ గారు ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం,విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహా రావు చాలా బాధాకరం అని వారి మరణం కాంగ్రెస్ పార్టీకి నాకు తీరనిలోటు అని ఆవేదన వెలిబుచ్చారు 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ నగర కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ జిల్లా ఎస్సి సెల్ నాయకులు మార్కాపుడి నాగభూషణం గార్ల వెంకన్న పంది నరేష్ బొడ్డు మధు గట్టికొండ గురుమూర్తి బీసీ సెల్ నాయకులు బండారు శ్రీనివాస్ రాకొండే కృష్ణ ఎలగందుల శ్రీనివాస్ ఉదయ్ అనిశెట్టి గిరి కంబాల ప్రసాద్ కందికొండ శ్రీను మారగాని వెంకట్ కృష్ణమూర్తి గోజే వీరన్న పెంటి లక్ష్మయ్య మైనారిటీ అధ్యక్ష కార్యదర్శకులు కాజ మహమ్మద్ జానీ అభిమానులు శ్రేయోభిలాషులు తీవ్రమైన దిగ్భ్రాంతిని వ్యక్తం చేసినారు.

# జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి

## నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని ప్రకటన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



**ఇనుగుర్తి, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆపద సమయంలో కుటుంబాలకు అండగా నిలుస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ఆదేశానుసారం ఇనుగుర్తి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారిలో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన తమ్మడపల్లి యాకయ్య తండ్రి లచ్చయ్య 77, 500, బూర నైన్ తేజ్ తండ్రి రజనీకాంత్ 60,000 వేల రూపాయలు ఉన్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.అధికారులను ఆదేశించారు. వెబ్ ఎక్స్ ద్వారా జిల్లా ఎస్పీకె. నరసింహ ఆర్డిఓ,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎపిఓ, ఎపిఎమ్, ఎమ్ పి ఓ లతో మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ఏప్రిల్ 16 న మండల స్థాయి, కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, వాటిలో ప్రస్తుత మరియు రాబోయే ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై, విస్తృత అవగాహన కల్పించండము. పరిపాలనలో, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించండము, స్థానిక సమస్యలను మరియు అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించండము అనగా, పారిశుధ్యం, పరిశుభ్రత ఉ ఫైల్ క్లియరెన్స్,అరైవ్-అలైవ్ థీమాటిక్ వీక్ లో భాగంగా కార్యక్రమంలో సమావేశమైన ప్రజలకు హెల్మెట్లు / సీట్ బెల్టులు ధరించడం, ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రతా, జాగ్రత్తలపై అవగాహన కల్పించండము, రోడ్డు భద్రతపై పౌరులతో ప్రతిజ్ఞ చేయించటం, మండల పరిధిలో గల ప్రభుత్వ కార్యాలయాలకు,వచ్చు పౌరులకు నో హెల్మెట్- నో ఎంట్రీ బోర్డులు విధిగా కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, హౌసింగ్ పిడి సిద్ధార్థ, డీఈఓ అశోక్, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, డీఏఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి , నరసింహ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

## ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లోజిల్లాలో ఇసుక, గ్రావెల్ తరలింపు ప్రక్రియపై డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మైనింగ్,రవాణా,ఇంజనీరింగ్,నీటి పారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక,గ్రావెల్ రవాణాకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు.కమర్షియల్ (వాణిజ్య),నాన్-కమర్షియల్ (వ్యక్తిగత) అవసరాల కోసం ఇసుక వినియోగంలో కూడా నిర్దిష్ట మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు.ఇసుక రీచ్ల వద్ద పోలీసు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ,అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు.అక్రమ ఇసుక తవ్వకాలు,రవాణా నిరోధానికి రెవెన్యూ,పోలీస్,మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా,నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అన్ని శాఖలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్ల ద్వారానే ఇసుకను తరలించాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీపీఓ వెంకట్ రెడ్డి,ఏడీ మైన్స్ విజయ్ కుమార్,ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్,నీటి పారుదల శాఖ అధికారి ప్రవీణ్,ఇతర సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిట్టగూడెం గ్రామంలో అక్రమ రేషన్ బియ్యం నిల్వ- కేసు నమోదు



**స్టేషన్ ఘనపూర్, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** జిట్టగూడెం గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన ఘటన వెలుగులోకి వచ్చింది.నునవాత్ మహేందర్ తండ్రి తెజ్య అనే వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి తన ఇంట్లో నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు.ఈ సమాచారం ఆధారంగా పౌర సరఫరాల శాఖ డి.టి ఇ. శ్రీనివాసు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా,ఇంటిలో సుమారు 10 క్వింటల్ లా రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు బయటపడింది.ఈ దాడిలో గిర్దావర్ శ్రీకాంత్,జిపిఓ ఉపేంద్ర,వెంకటేశ్వర్లు,హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్,కానిస్టేబుల్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని 6.A సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ మరియు కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని అధికారులు హెచ్చరించారు.

# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన



**ఇనుగుర్తి, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** నేటి బాలలే రేపటి పౌరులు కావున (అరైవ్ అలైవ్)రోడ్డు భద్రత నియమాలలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/ కళాశాలలో ఎస్సై గంగారపు కరుణాకర్ బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత సదస్సులో భాగంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రత గురించి వివరించి వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, లేకపోతే ప్రాణహాని కలుగుతుందని,నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం,డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ సిగ్నల్స్ లో ఎరుపు రంగు లైట్ వెలిగిన వెంటనే ఆగాలని, గ్రీన్ లైట్ వెలిగిన తర్వాత ముందుకు సాగాలని, జీబ్రా క్రాసింగ్ ఉన్నచోట వాహనాలను ఆపడం వంటి విషయాలను తమ తల్లిదండ్రులకు తెలియపరచాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రత విషయాల గురించి ఉత్తరాలు రాశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# డివిజన్లో పలు ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టిన మాజీ కార్పొరేటర్. దొడ్ల




**అల్విన్ కాలనీ, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్, పీజేఆర్ నగర్ మరియు గురుగోవింద్ సింగ్ నగర్ కాలనీలలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త మరియు మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని జి.ఎచ్.ఎం.సి అధికారులను ఆదేశించారు. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ లోని పాత వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చెత్త మరియు మట్టిని తొలగించడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాదయాత్ర సమయంలో చెప్పినట్లు ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చెత్తను తొలగించడం జరుగుతుందని అన్నారు. దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్తను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండుగౌడ్, మల్లేష్, ఖలీమ్, నాగరాజు, సాయి, నరేష్, అక్బర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్ మరియు వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ హ్యుమానిటేరియన్ అవార్డు 2026 అందుకున్న కడవెండి వేణుగోపాల్




**నల్లగొండ, 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఎక్సెల్ 16వ, యాన్యువల్ డిస్టిక్ కన్వెన్షన్ లయన్. మదన్ మోహన్ రేపాల అధ్యక్షతన నల్లగొండలో అత్యంత వైభవంగా నిర్వహించిన, కార్యక్రమంలో సమాజానికి నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న వారిలో కొందరికి అవార్డులు ఇవ్వడం జరిగినది. ఖమ్మం జిల్లా నుండి డా.కడవెండి వేణుగోపాల్ ప్రముఖ సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత వీరికి లయన్స్ హ్యుమానిటేరియన్ అవార్డు 2026 ఇవ్వడం జరిగింది. వాడి పారవేసే ప్లాస్టిక్ నివారణ కోసం చేస్తున్న కృషికి గాను మరియు మొక్కలు నాటుట, వాటిని సంరక్షించుట వీరు చేస్తున్న సేవలకు గాను అవార్డు రావడం పట్ల పలువురు అభినందించారు.

# బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా అంగన్ వాడి టీచర్లకు నూతన “సెల్ ఫోన్లు” అందజేత.



**కుత్బుల్లాపూర్ , 15 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీడీపీవో అధికారిణి రేణుక ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, చేతుల మీదుగా కుత్బుల్లాపూర్ లోని దాదాపు 190 మంది అంగన్ వాడి టీచర్లకు నూతన సెల్ ఫోన్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కృష్ణప్రియ, భాగ్య, జ్యోతి, వరలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.